

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 261 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 17, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# నగరాలన్నీ.. నష్టపోతున్నాయి





కాలనీలన్నీ కలుషితమయ మైపోతున్నాయి.

డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి వచ్చాయి.

కాలనీలను కమ్మేసిన మురికి నీరు.

డ్రైనేజీ మోరీలన్ని నిండిపోయాయి.

శుభ్రతకు దూరంగా నివసిస్తున్న ప్రజలు .

పరిశుభ్రతను పాటించాలని చాటి చెప్పడంలో విఫలమైన నాయకులు.

కావాలనే కొందరు వెధవలు డ్రైనేజీ మురికి నీళ్లను రోడ్లపైకి వదులుతున్నారు.

వర్షపు నీటికి మురికి నీరు తోడైంది.

ఎక్కడ చూసినా పేరుకుపోయిన ఇళ్ల రద్దీ.

ప్రజల బాగోగులు పట్టించుకోలేని ప్రజాప్రతినిధులు.

ప్రోటో కాల్ కార్యక్రమాలు తప్ప ప్రజా సేవలు అంతంత మాత్రమే.

డాక్టర్ బరిగెల శివ.

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

శిథిలావస్థలో పేరుకుపోయిన డ్రైనేజ్ వ్యవస్థతో ప్రజలు మల్లగొల్లాలు పడుతున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించారు.ప్రజల బాగోగులు పట్టించుకోవడంలో డ్రైనేజీ వ్యవస్థను సరి చేయడంలో మున్సిపల్ వ్యవస్థలు పూర్తిగా విఫలమైనాయన్నారు. మున్సిపల్ కార్మికులు 24 గంటల్లో అధిక సమయం రోడ్లు ఊడవడానికి మోరీలు శుభ్రపరచడానికి వర్షపాతానికి పెరిగిన చెట్లను తొలగించడానికి తీవ్రంగా కష్టపడుతున్నప్పటికీ వర్షపు నీటితో మునిగిపోయిన ప్రాంతాలను రక్షించడానికి సామాన్య కార్మికుల శక్తియుక్తులు సరిపోవడం లేదన్నారు.చిన్నస్థాయి జీతాలతోమున్సిపల్

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

















## తెలంగాణ అభివృద్ధి కలకాలం నిలిచిపోవాలి

కవులు కళాకారులు రచయితలను గౌరవించుకోవాలి

తెలంగాణ అభివృద్ధి మనందరి బాధ్యత

ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలి

నాలుగు కోట్ల మంది ప్రజలకు తగిన న్యాయం చేయడమే నా కున్న పని

సిఎం రేవంత్ రెడ్డి

2

## కాళేశ్వర..మేడిగడ్డ ను కూల్చే కుట్రలు

కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు

సిబిఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి

బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

2



## ప్రధాన ఎన్నికల కమిషనర్ ను తొలగించటం ఎలా?


ఎన్నికల కమిషన్ తప్పులకు పాల్పడినట్లు నిరూపణైతే తొలగించే హక్కు ఉంది.

భారత రాజ్యాంగాన్ని అతిక్రమించి ఎన్నికలు కొనసాగించడం ముమ్మాటికి నేరం.

ప్రస్తుతం భారతదేశంలో ఎన్నికల నియమావళి గందరగోళంలో పడిపోయింది.

గతంలో ఓటర్లు ప్రభుత్వాలను ఎన్నుకునేవారు.

నేడు ప్రభుత్వాలు ఓటర్లను నిర్మించుకుంటున్నారు.






## వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం

ఆర్ అండ్ బి అధికారులకు సూచన

అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

3

## భారీ వర్షా అనే పద్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem STRUGGLE FOR JUSTICE TV సామాన్యుడి ఆయుధంగా

# నగరాలన్నీ నష్టపోతున్నాయి

మొదటి పేజీ తరువాయి

పరిధిలోని పనులన్నీ చేస్తున్న సామాన్య కార్మికులు ఆరోగ్యాలను పాడు చేసుకుంటూ ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం శ్రమించి పని చేస్తుంటే అధికారులు ప్రజలను రక్షించాల్సిన బాధ్యతను మరిచిపోయి కాలయాపనలు చేస్తున్నారన్నారు. హైడ్రా కమిషనర్ ఐజి ఏవి రంగనాథ్ నిండు వర్షంలో రోడ్లపై వరదల పారుతున్న నీటిని దారి మళ్లించడం కోసం రోడ్లపై ఏర్పాటు చేయబడ్డ డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ ప్రాంతాల వద్ద తన సిబ్బందితో సహా వర్షంలో తడుస్తూ వరద నీటిని దారిమళ్లిస్తుండడమే కాకుండా వాహనాల రాకపోకలకు అంతరాయం వాటిల్లకుండా తీవ్రమైన ప్రయాసపడుతూ ఇతర శాఖల అధికారులకు ప్రజాసేవ పట్ల సవాల్ విసురుతున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో పలు ప్రధాన ప్రాంతాలు శిధిలావస్థగా మారిపోయి గుంతలు ఏర్పడి వర్షపు నీరు ఉపరితల ప్రాంతాల వరకు నిలుస్తుండటమే కాకుండా ఆయా ప్రాంతాలలోని డ్రైనేజీ మురికి నీరు లోతట్టు ప్రాంతాలలోని వర్షపునీరుతో కలుషితమై రోడ్లపైకి వస్తూ ప్రజా ఆరోగ్యాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద భవనాలు నిర్మించుకున్న భవనాల యజమానులు డ్రైనేజీ నీరును రోడ్లపైకి మళ్లిస్తూ తమాషాలు ఆడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతను గుర్తించకుండా బాధ్యతను మరిచిపోయి మున్సిపల్ కార్మికులకు అధిక భారమైన పని ఒత్తిడిని కల్పించే సుదీర్ఘమైన కుట్రలను పన్నుతున్నారన్నారు. రాజకీయ నాయకులు తెల్లచొక్కాలు తడవకుండా ఇస్త్రీ బట్టలు మడత పడకుండా వర్షాప్రాంతాలను సందర్శిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు తప్ప అన్ని కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థను శుద్ధికరించే పనులను మాత్రం చేపట్టలేకపోతున్నారన్నారు. సకాలంలో ప్రజల ఆరోగ్యాల పట్ల భద్రత కల్పిస్తూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అన్ని శాఖల అధికారులు అధిక వర్షాలు పడుతున్న ప్రతిసారి ప్రజాసేవకు దూరంగా ఉంటూ ప్రజల గోడును పట్టించుకోకుండా దాటవేస్తున్నారన్నారు. కొన్ని శాఖల అధికారులు ప్రజల బాధలు పట్టించుకుంటున్నట్టు నటిస్తూనే మున్సిపల్ ఆఫీసులలో వినతి పత్రాలు ఇవ్వండి చూద్దామంటూ పొగరుబోతు సమాధానాలు ఇస్తున్నారన్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాలలో కూడా డ్రైనేజ్ వర్షపు నీరు నిండుగా పేరుకుపోతుండడంతో అధికారులకు సైతం ఏం చేయాలో తోచడం లేదన్నారు. ప్రధాన కాలనీలలోని డ్రైనేజీ లన్నీ ఒకతాటిపై ప్రధాన నాలల్లో కలిసిపోయే విధంగా నిర్మించగలిగితే ఎంతటి వర్షపు నీరైనా ఎంతటి డ్రైనేజీ నీరైనా సునాయాసంగా నాళాల మార్గాల గుండా బయట ప్రాంతాలకు వెళ్లిపోగలవన్నారు. వరుసగా వర్షాలతో బురదకుంపల్లాగా మారిపోయిన నగరాలను తిరిగి నిర్మించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులదేనన్నారు. ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేస్తున్నప్పటికిని డ్రైనేజీ వ్యవస్థ నేటికి అధ్వానంగానే మారిపోయి ఉన్నదన్నారు. ప్రధాన నగరాల గుండా నీటిని మళ్ళిస్తే ఏ చిక్కులు ఉండవన్నారు. నాలలలో ఉపరితలం నీరు నగరాల్లోనికి చేరిపోయి నిలిచిపోతుండడం వల్ల ప్రజా ఆరోగ్యాలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. దానికి తోడు రోడ్లన్నీ రొంపులుగా మారిపోయి కాలనీలన్నీ కంపులు కొడుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాలలో చేసేదేం లేక చేతులెత్తేసిన మున్సిపల్ అధికారులను మున్సిపల్ సిబ్బందిని చూస్తుంటే ఏం సంబోధించాలో తెలియడం లేదన్నారు. కేవలం రాష్ట్రవ్యాప్తంగా వర్షాలను తట్టుకొని డ్రైనేజీ నీటిని తట్టుకొని మురికి కాలనీలను తట్టుకొని చెత్తాచెదారాన్ని తీసివేస్తూ మున్సిపల్ కార్మిక సిబ్బంది మాత్రమే తీవ్రస్థాయిలో కష్టపడి పని చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ వర్షపు గెరువుపై ఆధారపడాల్సిన పరిస్థితిలో ఏర్పడడం బాధాకరమన్నారు. అంత పెద్ద హైదరాబాదు నగరం స్వల్ప గంటల్లో ఎలా రక్షించబడుతుందో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని అధికారులకు ఎందుకు పొంతన పడటం లేదన్నారు. డ్రైనేజీ మురికి నీరును రోడ్లపైకి వదిలే వాళ్లను కఠినంగా శిక్షించాలన్నారు. చాలా ప్రాంతాల్లో సిసి రోడ్లు వేసి మోరీలు వేయడం మర్చిపోయినందున వర్షపు నీరు అంతా డ్రైనేజీ నీటితో కలుస్తుందన్నారు. అసలే మురికి నీరు రోడ్లను చావబాదేస్తుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలలో బర్రెల గోల చెత్తకుప్పల తయారైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రాంతంలో చూసిన వందలాది బర్రెలు కాలనీలోని ప్రధాన రోడ్లపై సంచరిస్తున్నాయన్నారు. మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా వందల కొద్ది పశువులు రోడ్లను శిథిలావస్థ చేస్తుండడం ప్రజల రాకపోకలకు ప్రజల జీవన విధానానికి అంతరాయాలు సృష్టిస్తుండడం పూర్తి విరుద్ధమని తెలిసినప్పటికిని మొద్దు బారిన బర్రెల యజమానులు కాలనీవాసులను భయంకరమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వీటన్నిటి వల్ల మురికి కంపును తట్టుకోలేక మూలుగుతున్న జనంను చూసి నాయకులు నవ్వుకుంటున్నారన్నారు. గ్రామస్థాయి పాలనను గాలికి వదిలేసిన ప్రజా నాయకులు ప్రజల ఇబ్బందులను చూసి తెగ సంబరపడుతున్నారు. మునిసిపల్ చట్టాలను కఠినంగా అమలుపరిస్తే తప్ప ప్రజలకు రక్షణ లభించే ఆస్కారం లేదన్నారు. తెలంగాణలోని సగం ప్రాంతాలన్నీ నకిలీ నాయకుల వల్లే నాశనమైపోతున్నాయన్నారు. ఎక్కడ చూసిన అక్రమంగా పేరుకుపోతున్న భవన నిర్మాణాల వల్ల డ్రైనేజీ వ్యవస్థలు తీవ్రమైన శిథిలావస్థకు చేరువయ్యాయన్నారు. కొంతమంది అధికారులు రోడ్లపైకెక్కి పనిలో నిమగ్నమైపోతుంటే రాజకీయ నాయకులు నవ్వులాటలాడు కుంటున్నారన్నారు. ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ప్రజలను ఆదుకోవాల్సిన కొంతమంది నాయకులు ఏకంగా పేకాటముక్కల ఆటలకు అలవాటు పడి పేకాట క్రీడల్లో బిజీబిజీగా ఉంటున్నారన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా, ఎంతటి పని భారం పెట్టుకున్న హైడ్రా కమిషనర్ ఐజి ఏవి రంగనాథ్ ను చూసి ప్రతి ఒక్కరూ ఆదర్శవంతులు కావాలని పిలుపునిచ్చారు. మన ప్రాంతాలను మనమే రక్షించుకోవాలని మన కాలనీలను మనమే కాపాడుకోవాలని మన ఇళ్లలోని డ్రైనేజీ వ్యవస్థను మనమే పరిశుభ్రపరచుకోవాలని మన చుట్టుపక్కల ప్రాంతాలను మన ఇండ్ల ముందున్న రోడ్లను మనం తెగించి కాపాడుకోలేకపోతే నగరాన్ని నాశనం చేస్తున్న డ్రైనేజీ మురికి నీరు, వర్షపు మురికి నీరు ప్రధాన ప్రాంతాల్లో నిలిచిపోయిన కలుషితమైన నీరు వల్ల ప్రజల ఆరోగ్యాలకు తీవ్రమైన నష్టం కలుగుతూ ప్రజా రవాణాకు ప్రజా సేవకు ప్రజా బాగోగులకు ఎక్కడలేని అంతరాయాలు సంభవిస్తాయన్నారు. వర్షాలు కురుస్తున్న సమయాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతను గుర్తుతెరిగి అన్ని రకాల చర్యల్లో పాలి భాగస్తులై మానవ రక్షణ కోసం మానవ మనుగడ కోసం మనమే ముందుండి పోరాడాలన్నారు. అధిక వర్షపు భారం వల్ల ఆరోగ్యాలు నష్టపోతున్న సామాన్య కాలనీలను సామాన్య ప్రజలను ఆదుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తూ వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. కష్టకాలంలో ప్రజలను ఆదుకొని ప్రజలకు ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు.

## భారీ వర్షా అనే పద్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలి. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాల. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలి. వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలి. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలి.

## తెలంగాణ అభివృద్ధి కలకాలం నిలిచిపోవాలి

**కవులు కళాకారులు రచయితలను గౌరవించుకోవాలి.**
**తెలంగాణ అభివృద్ధి మనందరి భాధ్యత.**
**ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలి.**
**నాలుగు కోట్ల మంది ప్రజలకు తగిన న్యాయం చేయడమే నా కున్న పని.**
**సిఎం రేవంత్ రెడ్డి.**

హైదరాబాద్ జై భీమ్ న్యూస్ :-

ప్రపంచంలోనే ఒక గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే తన జీవిత ఆశయమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్య పరిష్కరించడానికి తనకు ఒక అవకాశం వచ్చిందంటే శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉన్నాయని భావిస్తానని చెప్పారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాక్కులమ్మ ప్రచురణ నుంచి వెలువడిన హసిత బాష్పాలు (కావ్యరూపం) పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించి, రచయిత శ్రీరామ్ ని, అందెశ్రీని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ."ఒక సాధారణ వ్యవసాయ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన నేను 4 కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయకుండా, ఎవరో నచ్చలేదని వారిపై ఈ అధికారాన్ని వినియోగిస్తే అంతకన్నా మూర?త్వం ఉండదు. నేను ఎవరినీ శత్రువుగా చూడను. నేను కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా. 2006 లో జెడ్పీటీసీ సభ్యుడిగా, 2007 లో ఎమ్మెల్సీగా, 2009 ఎమ్మెల్యేగా, 2014 లో ఎంపీగా, 2023 సీఎంగా... తెలంగాణ ప్రజలు పెద్ద బాధ్యతను నా భుజాలపై పెట్టారు. ఏ హెూదా నిర్వహించకుండానే, ఏ మంత్రి పదవి చేపట్టకుండానే ఈ పదవిలోకి వచ్చానంటే భగవంతుడు ఏదో బాధ్యత నాపై పెట్టాడని బలంగా నమ్ముతాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు చెప్పినట్టు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పేదవాడు ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతకగలగాలి. సొంతింటి కల నిజమైనప్పుడే పేదవాడు ఆత్మగౌరవడంతో నిలబడగలుగుతాడు. అందుకోసమే తొలి విడతగా 4 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లను చేపట్టాం. సన్నబియ్యంతో అన్నం తింటున్నారంటే అది వారికి ఆత్మగౌరవం. ఈరోజు రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు రాక, మాకంటూ ఒక గుర్తింపు లేదని బాధ పడుతుంటే ప్రభుత్వం ఈరోజు రేషన్ కార్డులను అందిస్తోంది. నేనేమీ మీకన్నా గొప్పవాడిని కాదు. మీలో ఒకడిని. కవులు గూడ అంజన్న, దాశరథి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణ రావు, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న లాంటి ఎందరో మహానుభావులు ప్రజలను చైతన్య వంతులను చేయడంలో, తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తిని నింపడంలో ఎంతగానో కృషి చేశారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరు. చాలా మంది ఉద్యమకారులు సర్వం కోల్పోయారు. ఆస్తులు, అంతస్తులు సర్వస్వం కోల్పోయారు. ఉద్యమకారులనే గొప్ప పదాన్ని మాకు మేము ఆపాదించుకోవడం సరికాదు. అందెశ్రీ, గద్దర్ లాంటి వారు ఏమీ ఆశించకుండా ప్రజలకు ప్రేరణ ఇవ్వాలన్న ఒక సంకల్పంతో వారు నడిచారు. దేశ స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే నా లక్ష్యం. అందుకోసం నిరంతరం కృషి చేస్తా.." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పుస్తకావిష్కరణ మహెూత్సవంలో ముఖ్యమంత్రి కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు , శ్రీరామ్ , ప్రజా కవి అందెశ్రీ , డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, రామకృష్ణానందతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల**

హైదరాబాద్,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు-చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ ను తొలగించటం ఎలా?

**ఎన్నికల కమిషన్ తప్పులకు పాల్పడినట్లు నిరూపణైతే తొలగించే హక్కు ఉంది.**
**భారత రాజ్యాంగాన్ని అతిక్రమించి ఎన్నికలు కొనసాగించడం ముమ్మాటికి నేరం.**
**ప్రస్తుతం భారతదేశంలో ఎన్నికల నియమావళి గందరగోళంలో పడిపోయింది.**
**గతంలో ఓటర్లు ప్రభుత్వాలను ఎన్నుకునేవారు.**
**నేడు ప్రభుత్వాలు ఓటర్లను నిర్మించుకుంటున్నారు.**

న్యూఢిల్లీ (జై భీమ్ న్యూస్)

సుప్రీంకోర్టు/హైకోర్టు న్యాయమూర్తులను తొలగించే విధానం లోనే ప్రధాన ఎన్నికల కమిషనర్ను కూడా తొలగించ వచ్చు అని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) సూచిస్తుంది. 100 మంది లోక్సభ సభ్యులు లేదా 50 మంది రాజ్యసభ సభ్యులు లిఖితపూర్వ ప్రతిపాదన/తీర్మానం స్పీకర్ ముందు సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం, రాజ్యసభ, లోక్సభ రెండింటిలో కూడా ప్రత్యేక మెజారిటీ (స్పెషల్ మెజారిటీ ) తో తీర్మానం ఆమోదించాల్సి ఉంటుంది. అంటే 50 శాతం కంటే ఎక్కువ సభ్యుల ఆమోదం , 2/3 వంతు ఓటు వేసినవారి మద్దతు ఉండాలి. రెండు సభల ఆమోదం అవసరం. తరువాత ఆ తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా రాష్ట్రపతి ఆ తీర్మానాన్ని అనుసరించి భారత దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ను తొలగిస్తారు. నోట్ ప్రజా అవగాహనార్థం జారీ చేయడమైనది. ప్రజా అవగాహన కొరకు ప్రచురించబడినది.

## కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు

**కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు**
**సిబిఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి**
**బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్**

హైదరాబాద్,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

# సంపాదకీయం

## రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

## అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

**సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్**

**సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్**

వాషింగ్టన్,ఆగస్ట్16(జై భీమ్ న్యూస్): ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు- చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

**పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ**

**డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్16(జై భీమ్ న్యూస్):

దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు. ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. - టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీచారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

## యువతకు వల వేసిన బీహార్ సిఎం

**కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన**

**మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ**

పాట్నా,ఆగస్ట్16(జై భీమ్ న్యూస్):

బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటికందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్‌టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

## సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

**భారీగా తరలి వచ్చిన భక్తులు**

నంద్యాల,ఆగస్ట్16(జై భీమ్ న్యూస్):

శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు.

## అమరావతి నిర్మాణంలో మరో పరిణామం

**స్టార్టప్ ఏరియా అభివృద్ధికి వియత్నాం సంస్థ**

అమరావతి,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలక పరిణామం చోటు- చేసుకుంది. సింగపూర్ స్థానంలో వియత్నాం వచ్చింది. 2018లో అమరావతిలో స్టార్ట్ ఆప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ ముందుకు రాగా.. గత ప్రభుత్వంలో అమరావతి నిర్మాణం నుంచి వైదొలగింది. గతంలో 1679 ఎకరాల స్టార్ట్ అప్ ఏరియా అభివృద్ధిపై సింగపూర్ కు సీఆర్డిఏ మధ్య ఒప్పందం కుదిరింది. ఇప్పుడు అమరావతిలో 2 వేల ఎకరాల్లో స్టార్ట్ అప్ ఏరియా అభివృద్ధికి వియత్నాం ముందుకు వచ్చింది. ఇప్పటికే ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో వియత్నాం కంపెనీ విన్ గ్రూప్ కంపెనీ సీఈఓ సమావేశం అయ్యారు. అయితే, అమరావతి స్టార్ట్ అప్ ఏరియా అభివృద్ధి ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు విన్ గ్రూప్ కంపెనీ సీఈఓ ఉంచారు. గతం కంటే మెరుగ్గా స్టార్ట్ అప్ ఏరియా అభివృద్ధిపై ఏపీ సీఎం ఫోకస్ పెట్టారు. విన్ గ్రూప్ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే సీఆర్డిఏతో ఒప్పందం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపనుంది.

## వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

**కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం**

**ఆర్ అండ్ బి అధికారులకు సూచన**

**అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్లు రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

## రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

**కెసిఆర్ వైభవం కల్పిస్తే..రేవంత్ దెబ్బతీసారు**

**బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు**

హైదరాబాద్,ఆగస్టు16(జై భీమ్ న్యూస్) :

తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలవటానికి ముఖ్య కారణం రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బ్రాండ్ హైదరాబాద్ క్రియేట్ చేసిందే కేసీఆర్, కేటీ-ఆర్ అని తెలిపారు. నిర్మాణరంగానికి ముఖ్యమంత్రి నమ్మకం కల్పించలేకపోయారని పేర్కొన్నారు. బాధ్యత లేని వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే ఎలా ఉంటు-ందో చూస్తున్నామని విమర్శించారు. ఈ మేరకు సీఎం రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండలో, క్రిడాయక్ కార్యక్రమంలో సీఎం రేవంత్ సొల్లు పురాణం చెప్పారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ.. అని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి వాడినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. తన బూట్లు-, బెల్ట్, టీ- షర్టులు ఎంత విలువనో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర వ్యాపారాల మీద ఉన్న యావ రేవంత్‌కు ఇంగ్లీష్ నేర్చుకోవటంలో లేదన్నారు. కుక్కతోక వంకర మాదిరి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను వాడుకుని రేవంత్.. బీఆర్‌ఎస్ నేతలను హింసిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్ఞం లేదని శ్రవణ్ ఆరోపించారు. ఎంత సేపు కేసీఆర్‌ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదని విమర్శించారు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్ అని పేర్కొన్నారు. నిర్మాణ రంగం బాగుంటేనే అన్ని బాగుంటాయని సూచించారు. కేసీఆర్, కేటీ-ఆర్‌ల చొరవతో హైదరాబాద్ పెట్టు-బడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ రేవంత్ పాలనలో డ్యామేజీ అయ్యిందని అసహనం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీలో భవన నిర్మాణ అనుమతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. హెచ్‌ఎండీఏలో కార్యకలాపాలు పడకేశాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీని అడ్డం పెట్టుకుని రేవంత్ బిల్డర్లను బెదిరిస్తున్నారని దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



జై భీమ్ న్యూస్, హనుమకొండ

-రాష్ట్ర ఉత్సవ కమిటీ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధిగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు ఆగస్టు 18న హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ, జయంతి ఉత్సవాలకు, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధిగా, విద్యావేత్త, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, సామాజిక వేత్త అయినటువంటి గౌడ సంఘం నేత వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నేను గత 20 సంవత్సరాల నుండి వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ సామాజిక వర్గానికి, గౌడ సామాజిక వర్గానికి చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాకు ఈ గౌరవప్రదమైన, అరుదైన అవకాశం ఇవ్వడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈనెల 18న, జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ సోదరులంతా అత్యధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్





జై భీమ్‌న్యూస్, హనుమకొండ

వడ్డేపల్లి పరిధిలోని ఎస్.డి.డి కాలనీలో ఈ రోజు భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాలనీలోని వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ తనంతరం వారు మాట్లాడుతూ ఎస్.డి.డి కాలనీ అభివృదే లక్ష్యంగా పయనించడం వల్లనే అభివృద్ధి పథంలో సాధిస్తూ నేడు హనుమకొండ పట్టణంలోనే అగ్రగామంగా నిలిచి ఒక మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడం జరిగిందని డాక్టర్ నల్లాని శ్రీనివాస్ అన్నారు అందరూ ఐకమత్యంతో కలిసి, మెలిసి ఉండి, కాలనీ అభివృద్ధి పాటు జాతీయ సమగ్రతను కాపాడే వారమైతామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ప్రతి భారతీయుడు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని" పిలుపునిచ్చారు. ప్రజల్లో దేశభక్తి మరింత పెరగాలన్న ఆశయంతో ఈ విధంగా జాతీయ సమగ్రతను కాపాడాలని కోరినారు. భారత దేశము అన్ని రంగాలలో, గణనీయమైన అభివృద్ధి సాధిస్తూ, ప్రపంచ దేశాల్లోనే అగ్రస్థానము పొందే దిశలో పయనిస్తోంది అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పొన్నోజు వీర బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు తంగళ్ళపల్లి శంకరాచారి,కార్యవర్గ సభ్యులు కటకం శివప్రసాద్,ఎల్లసాని అయోధ్య, వనం రమేష్,రేబిల్లి శ్యాం కుమార్, రేఖసుధార్ శ్రీనివాసరావు, కాలనీవాసులు మరియు మహిళా మణులు, యువతీ,యువకులు పాల్గొన్నారు.

## సీఎం భద్రతా అధికారి ఎస్పి చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పథకం

అమరావతి(జై భీమ్ న్యూస్)



పోలీసు శాఖలో విశిష్టమైన సేవలు అందించి, భద్రతా విధుల్లో అద్భుత ప్రతిభ చాటిన ఎస్పి చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పోలీస్ మెడల్ లభించింది.ఈ ఏడాది దేశవ్యాప్తంగా కేంద్ర హోంశాఖ శౌర్య సేవా పతకాలను ప్రధానం చేయగా,రాష్ట్రానికి చెందిన ఇద్దరు అధికారుల్లో భద్రయ్య ఒకరు.గత పదేళ్లలో ఎనిమిది సంవత్సరాలు వరుసగా అత్యున్నత సేవలకుగాను గుర్తింపు పొందిన ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత భద్రతా ముఖ్య అధికారి హోదాలో కొనసాగుతున్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన భద్రయ్య స్వయం కృషితో అంచలంచలుగా ఎదిగారు. ఈయన తల్లిదండ్రులు ఆదెయ్య, అలివేలమ్మలకు నలుగురు కుమారులు, కుమార్తె సంతానం కాగా భద్రయ్య అందరికంటే చిన్నవాడు. స్వయంకృషితో ఎదిగిన భద్రయ్య 1991లో పోలీసు శాఖలో చేరి,సున్నితమైన, సంక్లిష్టమైన విధులను సమర్ధవంతంగా నిర్వహించారు.ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో కీలక బాధ్యతలు,పుష్కరాలు రాజధాని అమరావతి శంఖుస్థాపన,అంతర్జాతీయ సదస్సులు,బాంబు నిర్వీర్యం వంటి విభాగాల్లో ప్రతిభ చాటారు.అమెరికా,యుపి రాష్ట్రాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఆయన, ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో చాంపియన్‌గా నిలిచి, రెండు బంగారు పతకాలు గెలుచుకున్నారు. భద్రయ్య గౌరవానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచర అధికారులు అభినందనలు తెలియజేశారు.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన బిజెపి నాయకులు



ఐనవోలు, (జై భీమ్ న్యూస్)

గడచిన నాలుగు రోజులపాటు భారీగా వర్షాలు కురుస్తున్న తరుణంలో మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న బరిగెల కోర్నేలు ఇంటిని మండల బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ గుండెబోయిన నరసింహ గౌడ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గూడు లేక పూర్తిగా శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్న పేదవారికి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి బొల్లెపెల్లి మహేశ్వర్ గౌడ్ బీజేపీ మండల ఉపాధ్యక్షులు నరిగే రాజేష్ మాజి మండల ఉపాధ్యక్షులు అమరవాది నాగరాజు బూత్ అధ్యక్షులు బరిగెల శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కే.యూ స్కాలర్స్‌తో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సన్నాహాక సమావేశం






జై భీమ్ న్యూస్, కె.యూక్యాంపస్

కాకతీయ యూనివర్సిటీలోని ఫిజిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ నందు కాకతీయ యూనివర్సిటీ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మసీ పరిశోధక విద్యార్థుల తో ఈనెల 19 - 21 తేదీల్లో జరిగే తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి , ప్రొఫెసర్ మల్లా రెడ్డి, ప్రొఫెసర్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ నీ విజయవంతం చేయాలని పరిశోధక విద్యార్థులకు సూచించారు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి సైంటిస్టులు, ప్రొఫెసర్లు, స్కాలర్స్ వస్తున్నారని, వారందరూ అనేక విషయాల మీద పరిశోధన చేసి ఈ తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ప్రజెంటేషన్ ఇస్తారని మీ మీ సబ్జెక్టులో నిస్తాతులైన ప్రొఫెసర్ల నుండి రీసెర్చ్ ఏ విధంగా చేయాలో నేర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సమావేశం అనంతరం స్కాలర్స్ అందరూ తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ జరిగే ప్రదేశం అనగా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల్లోనూ శ్రమదానం చేయడం జరిగింది. కాంపస్ లోని వివిధ సెమినార్ హాల లను పరిశీలించారు ఉన్న వసతులు అను పరిశీలించారు. వివిధ కమిటీ ల బాధ్యుల తో ఆచార్య వెంకట్రామరెడ్డి క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.



# మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




జై భీమ్ న్యూస్ హన్మకొండ

వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డుప్రమాదాలకు కారణమవుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవిచూస్తున్నాయని, ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించబడుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఆగస్టు 09వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 324 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 16 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహనదారులు కోర్టు కు 3,95,400/- జరిమానా చెల్లించారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 121 కేసులు నమోదు కాగా, నలుగురుకి జైలు శిక్ష పడగా, 1,36,400/-రూపాయల జరిమానాను కోర్టు చెల్లించారు. ఇదే రీతిలో కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల106 కేసుల్లో ఐదుగురికి జైలు శిక్ష పడగా, 1,69,300/- జరిమానా, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 97 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 89,700/- జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వాహనదారులకు సూచిస్తూ మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం" అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# దళిత జర్నలిస్టు సంతోష్‌ను దుర్భాషలాడిన శ్రీధర్ రెడ్డినీ వెంటనే అరెస్ట్ చేయాలి

మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ డిమాండ్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

సీనియర్ జర్నలిస్టు కంకణాల సంతోష్‌ను అగ్రకుల అహంకారంతో దుర్భాషలాడిన తుమ్మ శ్రీధర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండలోని అమరావతి కాన్ఫరెన్స్ హాల్ లో మాలమహానాడు అత్యవసర సమావేశం పనికల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విప్లవ, సామాజిక ఉద్యమ నాయకుడైన కంకణాల సంతోష్ ఎదుగుదలను ఓర్వలేని, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి అగ్రకుల దుర అహంకారంతో సంతోష్ పై ఒక వాట్సప్ సమూహంలో దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీధర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికి పోలీసులు అరెస్టు చేయకపోవడం శోచనీయం అన్నారు. శ్రీధర్ రెడ్డి గతంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో జర్నలిస్టుల సొమ్మును అక్రమమార్గంలో కాజేశారనే ఆరోపణలతో ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ కమిటీ పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేసిందని, శ్రీధర్ రెడ్డిపై ఇట్టి విషయంపై కేసు కూడా నమోదు అయ్యిందన్నారు. జర్నలిస్టు నాయకుడి పేరుతో ప్రెస్ క్లబ్ సాక్షిగా జర్నలిస్టుల సొమ్మును మింగిన జర్నలిస్టుల ద్రోహి తుమ్మ శ్రీధర్ రెడ్డి అని ఆరోపించారు. ఇలాంటి నేర ప్రవృత్తి కలిగిన శ్రీధర్ రెడ్డినీ వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరుడు రామచందర్రావు, కొరివి అనిల్, నూనె రాములు, పోతుల కొమ్మాలు, సురాసి విక్రం కుమార్, మల్లం రాజ్ కుమార్, పాడుగుల నరసయ్య, వంగేటి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# మరో మూడు దేశాలకు తెలంగాణ జాగృతి కార్యవర్గాల నియామకాలు

**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిర్ణయం**

జై భీమ్ న్యూస్, హైదరాబాద్

శనివారం ఉదయం కల్వకుంట్ల కవిత,అమెరికా పర్యటనకు వెళ్లేముందు వీరి నియామకాలను ఖారారు చేశారు. పలు దేశాలలోని ప్రవాస తెలంగాణ బిడ్డల సంక్షేమానికి, సాంస్కృతిక వికాసానికి జాగృతి కృషి చేస్తోందని గుర్తు చేశారు. ఇప్పటికే 14 దేశాలలో జాగృతి శాఖలకు నూతన భాద్యులను నియమించామని నేడు మరో 3 దేశాల శాఖలకు నూతన బాధ్యులను నియమించామని తెలిపారు. నూతన కార్యవర్గ భాద్యులు తెలంగాణ అభ్యున్నతికి, ఆయా దేశాలలో ఉన్న తెలంగాణవాసుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

1) తెలంగాణ జాగృతి - సౌత్ ఆఫ్రికా శాఖ

అధ్యక్షురాలు : హరీష వూరె

ఉపాధ్యక్షులు : సతీష్ రావు మద్రు

ఉపాధ్యక్షులు : గోవింద్ జ్యోతిర్మయి

ప్రధాన కార్యదర్శి: వెంకటరమణ గౌడ్ అంతటి

సంయుక్త కార్యదర్శి: శివకుమార్ తాముశెట్టి

ట్రెజరర్: సందీప్ ఖండె

మహిళా ఇంచార్జి: రాధిక వేముల

సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జి: సుఖేష్న వీరబోయిన

యూత్ / మీడియా ఇంచార్జి: సాయికృష్ణ పుట్టపాక

క్రీడల ఇంచార్జి: సర్దార్ అలి మహమ్మద్

సలహా మండలి సభ్యులు:

1. అరుణ రాప్రోలు
2. సుమలత బీరవెల్లి
3. భవాని వెలిగేటి

2) తెలంగాణ జాగృతి - జింబాబ్వే శాఖ

అధ్యక్షులు: మహేందర్ రెడ్డి బెమ్మాడి

ఉపాధ్యక్షులు: మద్దెల శ్రవణ్ కుమార్ గౌడ్

ప్రధాన కార్యదర్శి: జక్కా వెంకట్ రెడ్డి

సంయుక్త కార్యదర్శి: గుర్రం దామోదర్ రెడ్డి

ట్రెజరర్: తిరుపతి రెడ్డి

సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జి: శేఖర్ ముదుపు

యూత్ ఇంచార్జి: హరివర్ధన్

క్రీడల ఇంచార్జి: శివకుమార్ గౌడ్

మీడియా ఇంచార్జి: పైల్ల వెంకట్ రెడ్డి

సలహా మండలి సభ్యులు:

1. కొండల్ రెడ్డి కొవ్వాడపు
2. దినేష్

3) తెలంగాణ జాగృతి - నార్వే శాఖ

అధ్యక్షులుగా ప్రసాద్ రావు బిక్కినేని ని ప్రకటించారు. త్వరలోనే ఈ దేశాల పూర్తిస్థాయి కార్యవర్గాలను ప్రకటించనున్నారని రంగు నవీన్ ఆచారి, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ జాగృతి తెలిపారు.

## వేలేరు పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ డిఎంహెచ్ డాక్టర్ ఏ.అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావుతో కలిసి శనివారం వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామంలో వైద్య శిబిరం అలాగే చింతల్ తండాని సందర్శించారు. వేలేరులో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, వైద్య శిబిరమును సందర్శించి తగు సూచనలు చేయడం జరిగింది. అలాగే దోమల నియంత్రణ కోసం నిర్వహిస్తున్న లార్వా నియంత్రణ చర్యలను పరిశీలించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని అలాగే పరిసరాలను కూడా ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజలను భాగస్వాములుగా చేస్తూ డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కలిగించాలని జ్వరం ఉన్నవారికి ఆర్డిటి టెస్ట్ నిర్వహించాలన్నారు. చింతల తండాలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని అలాగే ఇంటింటి సర్వేను, నీరు నిలువ ఉన్న డ్రమ్ములు ,పాత్రలను పరిశీలించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని వాడకుండా ఉన్న వస్తువులలో నీరు నిలువ ఉండకుండా చూడాలని లేదా వాటిని తొలగించాలని ఆయన సూచించారు. దోమలు పుట్టకుండా తీసుకు నే చర్యలతో పాటుగా దోమలు కుట్టకుండా తక్కువ ఖర్చుతో లభ్యమయ్యేటువంటి దోమతెరలను తప్పకుండా వాడాలని ఆయన సూచించారు. వేలేరు వైద్యాధికారి డాక్టర్ మేఘన డాక్టర్ నవీన్ వైద్య సిబ్బంది తాము తీసుకున్నటువంటి చర్యలను డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకురావడం జరిగింది. సబ్ యూనిట్ అధికారులు పరంజ్యోతి, ఖాదర్ అబ్బాస్, హెల్త్ సూపర్వైజర్ రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

హైదరాబాద్,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

## బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శనివారం రోజున నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారి సతీమణి రేవతి భాస్కర్ గారు పిల్లలు కృష్ణవ్ భాస్కర్, కృషిక భాస్కర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులు ఉట్టికొట్టారు. కార్యక్రమం లో కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు ఖలీల్, నాయీమ్ జుబేర్, రామ్మూర్తి, చాగంటి రమేష్, ఫాజిల్, సర్దార్, యాకుబ్, దేవమ్మ, సారిక, పావని, రవి, మూటిక రాజు, విద్యార్థి నాయకులు భైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంత్ చారి, సందీప్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు

**అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల**

హైదరాబాద్,ఆగస్టు16(జై భీమ్ న్యూస్) :

భారీ వర్షాలతో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రమత్తం చేశారు. శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.50 అడుగుల మేర ప్రవహిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముందస్తు.. సహాయక చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు- చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్లలోని ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశాలతో అధికార యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని డివిజన్లో పర్యటిస్తూ.. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తున్నారు అధికారులు. ఖమ్మం వద్ద ఉధృతంగా మున్నేరు ప్రవహిస్తుంది. 15 అడుగుల మేర ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. 16 అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు- అధికారులు చెబుతున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను శాటిలైట్ ద్వారా గుర్తించి ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది.

## భద్రకాళి దేవాలయానికి బస్సు సౌకర్యం

**మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిల సహకారంతో బస్సు ఏర్పాటు**

**భక్తులతో పాటు హర్షం వ్యక్తం చేసిన ఆలయ ఈఓ రామల సునీత**





వరంగల్ జై భీమ్ న్యూస్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మంత్రి కొండా సరేఖ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో భద్రకాళీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి వయా భద్రకాళీ దేవస్థానం మీదుగా కాజీపేట రైల్వే స్టేషన్ వరకు టి.ఎస్.ఆర్.టి.సి బస్సు నడుపుటకు నిర్ణయించి కొత్త బస్సును శుక్రవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాసరావు, కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, శ్రీ భద్రకాళి శేష దేవాలయ అర్చకులు, సిబ్బంది, ఆర్.టి.సి హనుమకొండ డిపో మేనేజరు ధరమ్ సింగ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ భూ బాధితుల ధర్నా

జై భీమ్ న్యూస్ వరంగల్

మామూనూర్ ఖమ్మం రోడ్డుకు ఆనుకొని వున్న విలువైన భూములకు తక్కువ పరిహారం ఇస్తున్నారని రైతుల ఆవేదన బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం ఒక్క ఎకరానికి రూ. 3 నుండి 4 కోట్లు డిమాండ్ వున్న భూములని కోల్పోతున్నాం అని వాపోతున్న రైతులు మేము అభివృద్ధికి అడ్డు కాదు.. సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ భారీగా పోలీసుల మొహరింపు, ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్న రైతులు.

## సీతంపేటలో ఘనంగాశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

జై భీమ్ న్యూస్ హన్మకొండ

గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ యాదవ్ హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భాష బోయిన రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాష బోయిన రవీందర్ యాదవ్ హాజరై మొదటగా శ్రీకృష్ణుని ప్రతిమకు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. భగవద్గీత కి మరింత చేరువయ్యే సందర్భమే శ్రీకృష్ణ జన్మాష్టమన్నారు.మానవ జీవితంలో 'భగవద్గీత' బోధనలు అత్యంత ప్రభావవంతమైనవని, ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు మన జీవితాల్లో కొలువై ఉంటారని తెలిపారు. అంతేకాకుండా శ్రీ మహా విష్ణువు దశావతారాలలో శ్రీకృష్ణావతారం ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని గుర్తు చేశారు. అంతరం రాష్ట్ర అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్ ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో టియుపిఎస్,రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ సూర జనార్ధన్, మద్రి రాజయ్య,కొడారి సమ్మయ్య,కుమార్,నక్క ఐలయ్య,జంగా రమేష్,భాష బోయిన సమ్మయ్య, సూర సురేందర్, ఓదేలు, గిరిగిరి రాజు,తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సామాన్యుడి ఆయుధంగా

# వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మేడారంలో దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన**
**మంత్రి సీతక్క ఓట్లు వేయించుకోవడం కాదు.. మేడారం గ్రామాన్ని అభివృద్ధి పరచండి**
**జంపన్న వాగుకు ఉన్న కరకట్టను ఎత్తుకు పెంచాలి**
**కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పడమే తప్ప..**
**మేడారంలో అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు**
**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**

**ములుగు జిల్లా(తాడ్వాయి) జై భీమ్ న్యూస్**

భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం రోజున తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో ఆమె గ్రామస్తులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్న వాగు పొంగిపొర్లడం వల్ల మేడారం చుట్టుపక్కల గల పంట పొలాలు భారీగా దెబ్బతిన్నాయని, రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మేడారం దగ్గర ఉన్న జంపన్న వాగుకు కరకట్ట ఎత్తు పెంచి చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను, మరియు సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నీళ్లు రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆమె అన్నారు. మంత్రి సీతక్క కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప మేడారంలో అభివృద్ధి శూన్యమని ఆమె ఎద్దేవా చేశారు. మంత్రి సీతక్క ఇక్కడి ప్రజల ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో ఈ ప్రాంత ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిడం బాబురావు, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, గ్రామకమిటి అధ్యక్షులు గజ్జెల సమ్మయ్య, సీనియర్ నాయకులు, ఎండీ రఫిక్, సిద్దబోయిన నర్సింగరావు, ఇర్ప విజయ, మాదరి కేశవరావు, వాల్లేపు సారయ్య, గుర్రాల రాజిరెడ్డి, మెండు సమ్మిరెడ్డి, బేండల నర్సయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఇప్ప సతీష్, యూత్ నాయకులు ఆలం అర్జున్, చిడం సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల వలన దెబ్బతిన్న రవాణా వ్యవస్థ పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ వరంగల్ నర్సంపేట మండలంలో అధికారులతో కలిసి వర్షాల కారణంగా రవాణా వ్యవస్థ గురించి పర్యవేక్షణ నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు నర్సంపేట మండలంలోని గర్భిణీ స్త్రీల యొక్క ప్రసవాలు సాధారణంగా జరగాలని ఎవరికి కూడా వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాల వల్ల రవాణా సౌకర్యం అసౌకర్యంగా ఉంటుంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యలుగా గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రులకు వెహికల్స్ 102/108 ద్వారా చేరవేస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా అంటు రోగాలు మలేరియా, ఫైలేరియా,చికెన్ గునియా, డెంగ్యూ, మెదడు వాపు, తీవ్రమైన నీళ్ల విరోచనాలు,బంక విరోచనాలు, టైఫాయిడ్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. కాబట్టి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని వేడివేడి ఆహార పదార్థాలు భుజించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ పర్యవేక్షించి అక్కడ రికార్డులను పరిశీలించడం జరిగింది. ఉద్యోగులు ఎవరైనా కూడా సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్య అవసరాలను చికిత్సలు అందించాలని, వర్షాకాలంలో ఎవరు కూడా సెలవులు తీసుకోవద్దని హెడ్ క్వార్టర్ లో ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై సీసీఎ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో వైద్యాధికారులు, సీసీ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు

# వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం?

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుంది. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకి శుభవార్త చెప్పబోతుందని సమాచారం. మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేశారు కనుక.. ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది. వచ్చె నెల అనగా సెప్టెంబర్ నుండి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభం కాబోతుంది. ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ బ్యాగులను ఇవ్వనుంది. ఈ బ్యాగుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ఉంటాయని తెలుస్తోంది. ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ డిపోలకు చేరాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలో రేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన బ్యాగులను ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ బ్యాగును బయట కొనాలంటే రూ.50 వరకు ఉంటుంది. ఈ బ్యాగులపై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఫొటోలతో పాటుగా.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉంటుంది. అలానే ఈ బ్యాగు మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలను కూడా ముద్రించారు.




# సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రుని ఎమ్మెల్యే కోరం మర్యాద పూర్వక కలయిక

**సింగరేణి డైరెక్టర్ దృష్టికి పలు అంశాలు తీసుకు వెళ్ళిన ఎమ్మెల్యే**
**టేకులపల్లి,ఇల్లందు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ళకు సింగరేణి మట్టి తోలుకునేందుకు విలుకల్పించండి : ఎమ్మెల్యే కోరం**
**పూసపల్లి,జేకే ఓసి పనులు త్వరితగతిన మొదలుపెట్టాలని వినతి**
**సింగరేణి భూములలో నివాసం ఉంటున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని ఎమ్మెల్యే సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**

సింగరేణి కాలరీస్ డైరెక్టర్ గౌతమ్ పోట్రు ఐఏఎస్ ని శనివారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలి నందు మర్యాద పూర్వకంగా కలిసి కోయగూడెం,ఇల్లందు పరిసర ప్రాంతాలలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్ళకు సింగరేణి మట్టి వాడుకునేందుకు వెసులుబాటు కల్పించాలని, పూసపల్లి,జెకే నూతన ఓసి పనులు త్వరితగతి మొదలపెట్టెందుకు చర్యలు తీసుకొవాలని, సింగరేణి భూములలో నివాసం ఉంటున్న పేదలకు వారు ఉంటున్న స్థలంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య. వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, నాయకులు మడుగు సాంబ మూర్తి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బొల్లి రాజు, హరిహర క్షేత్రం చైర్మెన్ గందె సదానందం తదితరులు పాల్గోన్నారు.

# తండ్రి అప్పు చెల్లించలేదని బాలికను కిడ్నాప్, రక్షించిన పోలీసులు




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రకాశం జిల్లా చీమకుర్తిలో ఓ బాలికను పోలీసులు రక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని ఇంటికి వెళ్తున్న 8వ తరగతి విద్యార్థిని ఓ వ్యక్తి అపహరించాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన పోలీసులు వెంటనే 2 గంటల వ్యవధిలో అపహరించిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. తండ్రి బాకీ చెల్లించకపోవడంతో నిందితుడు బాలికను అపహరించినట్లుగా విచారణలో పోలీసులు గుర్తించారు. ఎస్పీ బాలికతో మాట్లాడి అవగాహన కల్పించారు.

# మరోమారు పోలవరం కాఫర్ డ్యామ్‌కు దెబ్బ

పోలవరం,ఆగస్టు16(జై భీమ్ న్యూస్): గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు- తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు- చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది. దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు- సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు- అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు- తెలుస్తోంది.

# జిల్లా ఉత్తమ వైద్య ఉద్యోగులుగా డాక్టర్ అరుణ్ కుమార్, అమృతమ్మ





**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై న్యూస్**

79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంత్రి కొండా సురేఖ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డిఎంహెచ్ఓ డా అప్పయ్య, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అత్యున్నత సర్వీసులు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇందుకుగాను కమలాపూర్ మండలం కానిపర్తి పల్లె దవఖాన - ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ అరుణ్ కుమార్, కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మలకు, సేవలను, హెల్త్ క్యాంపులు, కమ్యూనికబుల్ నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల గురించి స్క్రీనింగ్ అవగాహన, కార్యక్రమాలను నిర్వర్తించి అత్యుత్తమ సర్వీసులను ఇచ్చినందుకుగాను కలెక్టర్, డీఎంహెచ్ఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉన్నతధికారులు, నాయకులు, సిబ్బంది, బంధువులు అభినందనలు తెలిపారు.

# అంబాల గ్రామ శివాలయ పునర్నిర్మాణానికి సహకారం అందించనున్న ఎంపీ ఈటెల రాజేందర్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని అంబాల గ్రామానికి చెందిన శివాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ బిజెపి నాయకులతొ కలిసి శివాలయ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేయాలని కొరడం జరిగింది. ఎంపీ ఈటెల సానుకూలంగా స్పందించి తమ వంతుగా స్లాబ్ నిర్మాణం కొరకు అయ్యే సిమెంట్ బస్తాలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే ఎంపీకి శివాలయ కమిటీ సభ్యులు, గ్రామ బిజెపి నాయకులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# దోపిడీ వ్యాపారి గో బ్యాక్! తెలంగాణలో మోగుతున్న నినాదం

డాక్టర్, బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

తెలంగాణలో "దోపిడీ వ్యాపారి గో బ్యాక్" నినాదం వెనక ఒక పెద్ద కథ బయటపడింది. వ్యాపారం పేరుతో ప్రజలపై దోపిడీ చేస్తూ,మతం జాతీయత %-% దేశభక్తి ముసుగులో ప్రజల విశ్వాసాన్ని మోసం చేస్తున్న వ్యాపారులు బహిర్గతమవుతున్నారు.

**ఎలా దోపిడీ మొదలవుతుంది?**

మొదట అమాయకపు నవ్వులు చూపిస్తారు.

పశువులను కాపాడుతున్నామని ప్రచారం చేస్తారు, కానీ మనుషులపై ప్రేమ ఉండదు.

పండగల రోజు తన దుకాణం మీద మత జెండా ఎగరేస్తారు.

మతం, జాతీయత పేరుతో స్థానికుల మద్దతు సంపాదిస్తారు.

**తర్వాత జరిగేది?**

నకిలీ వస్తువులు దిగుమతి చేస్తారు.

బిల్లులు లేకుండా వ్యాపారం సాగుతుంది.

డబ్బులు కూడగడతారు.


అదే డబ్బుతో కొందరికి "చందాలు" ఇస్తారు.

ఆర్థిక బలం, రాజకీయ బలం రెండూ పెరుగుతాయి.

**ప్రశ్నించే వారిని ఏం చేస్తారు?**

నకిలీ వస్తువులు అమ్మావని ఎవరైనా అడిగితే భౌతిక దాడులు చేస్తారు.

రాజకీయ నేతలతో, అధికార యంత్రాంగంతో స్నేహం పెంచుకుని పోలీసులను రంగంలోకి దింపుతారు.


తేది 18-08-2025 సోమవారం రోజున
మార్వాడీ వ్యాపారస్తులు గోబ్యాక్
అను అంశంపై ఆమనగల్లు
సమస్త వ్యాపారస్తులందరూ స్వచ్ఛంధంగా
ఆమనగల్లు బంద్



అర్ధరాత్రి ఎలాంటి కారణం లేకుండా ప్రశ్నించే వారిని అరెస్టులు చేస్తారు.

వేరే మతం వాళ్లని, వేరే పార్టీ వాళ్లని అంటూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తారు.

**ఎవరికి నష్టం?**

పల్లెల్లో సంప్రదాయంగా వ్యాపారం చేసే సామాన్య వ్యాపారులు రోడ్డున పడుతున్నారు.

వారిలో కొందరు భయంతో మౌనంగా ఉంటే, ఇంకొందరు మతం ముసుగులో దోపిడీ వ్యాపారులతో చేతులు కలుపుతున్నారు.

**ప్రతిఘటన మొదలైంది**

ఈ అన్యాయం, ఆర్థిక దోపిడీ, సాంస్కృతిక విషకౌగిలిపై ఒక ఆది హిందువు గొంతు విప్పాడు.

"దోపిడీ వ్యాపారి గో బ్యాక్" ఉద్యమం తెలంగాణలో వేడెక్కుతోంది.

ఇది కేవలం వ్యాపారి వ్యతిరేక పోరాటం కాదు

ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం,

సాంస్కృతిక స్వచ్ఛత కోసం,

తెలంగాణ గౌరవం కోసం మొదలైన ఉద్యమం

దోపిడీ వ్యాపారి గో బ్యాక్ - ఇది ఇప్పుడు తెలంగాణ ప్రజా ఉద్యమంగా మారుతోంది.


డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



వరంగల్ జై భీమ్ న్యూస్

ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తెలిపారు శనివారం రాష్ట్ర మంత్రి కొండ సురేఖ హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు.ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మంత్రి మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ ప్రజలు ఏ సమస్య ఉన్న ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయవలసిన అవసరం లేదని నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని, ఈ సందర్భంగా తెలిపారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే మా లక్ష్యం అని మంత్రి కొండా సురేఖ తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు భారీవర్ష సూచన కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలిపారు.ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని, కొండా దంపతులు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటారని, కార్యకర్తలను,నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకొని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

రేపు ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ,ఆగస్టు16(జై భీమ్ న్యూస్) :



భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శు భాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శు భాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే

నాగార్జునసాగర్,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని జంగాలవారి గూడెంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం, రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలు గూడు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా చేయూత అదిస్తుందన్నారు. ఇల్లు మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లభ్ రెడ్డి, ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, రూపని కృష్ణయ్య, షేక్ జానీ పాషా, శిరీషాల యాదగిరి, డీలర్ సైదాచారి పాల్గొన్నారు

# యూరియా బాధలు పట్టని సర్కార్

ఎక్స్ వేదికగా వీడియో షేర్ చేసిన హరీష్ రావు

హైదరాబాద్ ,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):



రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు- పడుతున్నా..ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని బిఆర్ఎస్ మండిపడింది. ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. భారీ క్యూలైన్‌లో నిల్చున్నప్పటికీ చివరి రైతు వరకు దొరుకుతుందో.. దొరకదో తెలియని అయోమయ పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ముసురు వానలో రైతన్నలు రోడ్డెక్కితే.. రేవంత్ సర్కార్ మాత్రం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో అన్నదాత కలత చెందుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. యూరియా కూడా సరఫరా చేయలేని దిక్కుమాలిన ప్రజాపాలన ఇది అని నిప్పులు చెరిగారు. అభయహస్తం కాదు.. రైతన్నల పాలిట భస్మాసుర హస్తం అయ్యింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు విమర్శించారు.

# కేసు పేరుతో మహిళకు వేధింపులు

ఎస్ రాజశేఖర్‌ను సస్పెండ్ చేసిన ఎస్పీ

ధర్మవరం,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

ప్రజలకు రక్షణ ఇవ్వాల్సిన బాధ్యతాయుత పదవిలో ఉన్నాడు. అలాంటి వ్యక్తి బుద్ధి గడ్డి తింది. ఓ మహిళను లైంగిక వేధింపులకు గురి చేయడంతో ఉన్న పోలీస్ ఉద్యోగం కాస్తా ఊడింది. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా అదవి బ్రాహ్మణ పల్లి తండాకు చెందిన గిరిజన మహిళ వ్యక్తిగత కారణాలతో భర్తతో విడాకులు తీసుకుంది. విడాకుల సందర్భంగా తనకు తగిన న్యాయం జరగలేదని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది. ఈ క్రమంలో కానీపట్నం ఎస్ఐ రాజశేఖర్‌కు తన గోడు వెల్లబోసుకుంది. ఐతే అతను సానుకూలంగా స్పందించకపోగా.. ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలోనే ఫోన్ నంబర్ తీసుకున్నాడు. కేసు వంకతో ఆమెకు నిత్యం ఫోన్ చేసేవాడు రాజశేఖర్. అందులో అసభ్యంగా మాట్లాడేవాడు. లైంగికంగా లొంగదీసుకునేందుకు ప్రయత్నించాడు. ఏకంగా పలుమార్లు వీడియో కాల్ కూడా చేశాడు. ప్రయివేట్ పార్ట్స్ చూపిస్తూ అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలో అసలే వ్యక్తిగత సమస్యలతో ఇబ్బంది పడుతున్న మహిళకు మరింత నరకం కనిపించింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులకు విషయం తెలిపింది. ఎస్సై రాజశేఖర్ అసభ్య వీడియో కాల్ రికార్డ్స్ కూడా వారి ముందు ఉంచింది. ఈ విషయంపై స్పందించిన జిల్లా ఎస్పీ వీ.రత్న ఎస్ఐ రాజశేఖర్‌ను వెంటనే వీఆర్‌కు తరలిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. విచారణలో ఎస్ఐ రాజశేఖర్ అసభ్య వ్యవహారం నిజమని నిగ్గుతేలింది. ఫలితంగా ఆయన ఉద్యోగం ఊడింది. అంతే కాదు భార్యతో గొడవ పడి.. కానీపట్నంలోనే ఓ అద్దెభవనంలో బస చేస్తూ ఈవ్ టీజరయ్యాడని ప్రచారం జరుగుతోంది. ఎస్పీ రత్న.. సకాలంలో స్పందించి ఓ మహిళకు జరిగిన అన్యాయంపై పోలీసులను కూడా వదిలిపెట్టనందుకు శ్రీసత్యసాయి జిల్లా ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# జార్ఖండ్ మాజీ సీఎం శిబుసోరెన్ చిత్రపటానికి సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఘన నివాళులు





హైదరాబాద్ జై భీమ్ న్యూస్

దేశం గర్వించదగిన గిరిజన నేత, దిషోం గురు, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. శిబుసోరెన్ స్వంత గ్రామం జార?ండ్ రామ్‌గఢ్ జిల్లాలోని నెమ్రాలో సంప్రదాయ గిరిజన ఆచారాలతో నిర్వహించిన దిషోం గురు శ్రద్ధాంజలి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబుసోరెన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు. శిబు సోరెన్ జార?ండ్ కు మాత్రమే కాకుండా దేశంలోని గిరిజన, అణగారిన వర్గాల పక్షాన బలమైన స్వరం వినిపించారని, వారి జీవితం ఆ వర్గాల కోసం అంకితం చేశారని కొనియాడారు. గిరిజన సమాజ ప్రయోజనాల కోసం శిబుసోరెన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా శిబు సోరెన్ కుమారుడు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తో పాటు కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఇదేనా జగన్ మార్క్ దేశభక్తి: సోమిరెడ్డి

అమరావతి,ఆగస్టు16(జై భీమ్ న్యూస్):

మాజీ సీఎంగా జగన్ పంద్రాగస్ట్ రోజు జాతీయ జెండా ఎగరేయకపోవడం దారుణమని, ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గన్‌రెడ్డి.. ఎందుకంత అహంకారమని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు ఆయన సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. లక్షల మంది ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం సాధించిన రోజు గుర్తు లేదా? అని నిలదీశారు. జగన్.. మీరు ఒక పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం విషయమైనా గుర్తుందా? పులివెందుల ఫలితంతో అవమానంగా ఉంటే మాత్రం జాతీయ పండగ మరిచిపోతారా? మీ రాజకీయ జీవితంలో ఇదో బ్లాక్ మార్క్ అని సోమిరెడ్డి మండిపడ్డారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల?

**ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు**

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట. వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.



# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

**అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరన**

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు- పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు- ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.



# త్వరలోనే నాగ్ కొత్త సినిమా ప్రకటన

చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్ రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ-వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ- రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టు-గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ - టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు-న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.



# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్

ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.

# రామయాణంలో నాది హనుమత్ పాత్ర

**చాలి చిలిపిగా, అల్లరిగా ఉంటుందన్న సన్నీ డియోల్**



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు- ఉత్సహంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

# బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల




ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు-లు కీలక పాత్రల్లో నటించారు.